# కత్తి



యర్రంశెట్టి సాయి

తలుపులు దబ్బున తెరచుకున్నయ్.

శంకర్రావ్ పిడుగులా లోపలికొచ్చాడు.

"చూశావ్రా? మన వీధి చివరింట్లో రామానుజం లేడూ? ఆతన్ని ఇప్పుడే హాస్పిటల్‌కి తీసుకెళ్ళేరు."

"ఎందుకు!" ఆశ్చర్యంగా అడిగాడు గోపాలం.

"ఎందుకేవిట్రా? వళ్ళు పొగరు! సాయంత్రం అరటికాయ బజ్జీలు చేయించుకుని తిన్నాట్ట!"

గోపాలం నిట్టూర్చాడు.

బజ్జీలు తల్చుకునేసరికి అతనికీ నోట్లో నీళ్ళూరినయ్.

అరటికాయ బజ్జీలు, మిరపకాయ బజ్జీలు తినాలని ఎవరికుండదు? అయినా కనీ మరి అందరూ తినకుండా నోళ్ళు కట్టేసుకుని పడి ఉండటం లేదూ? ఇలా ప్రాణాలకు తెగించి తినాలనుకున్నవన్నీ తినేస్తే ఎలా?

అంతలోనే శంకర్రావ్ మీద జాలి కూడా కలిగిందతనికి.

అనుభోదమేగాని ఎవరు మాత్రమేం చేయగలరు? ప్రాణం పోయే రోజొచ్చే సరికి ఇలాంటి ప్రాణాంతకపు కోర్కెలు పుడతాయి కాబోలు.

"పొద్దున్న కనబడినప్పుడు బజ్జీలు తినాలనుందని నాతో అన్నాడు. నేను నాలుగు చివాట్లేశాను! అలాంటి పిచ్చిపిచ్చి కోరికలు పెట్టుకోవద్దని! విన్నాడా? ......" అన్నాడు శంకర్రావు.

"పోనీ బజ్జీలు తినేముందు ఓ చిన్న ముక్క ఏ కుక్కకో, కాకికో వేసి అవి చావకుండా బతికి ఉంటే అప్పుడు తినాల్సింది...." జాలిగా అన్నాడు గోపాలం.

"పాపం నలుగురు పిల్లలు రామానుజానికి! ఆస్తేమీ లేదు. ఏమయిపోతారో ఏమో" తన సంతాపం వెలిబుచ్చాడు శంకర్రావ్.

"అయినా కొంచెం తెలివి తేటలుండాలి మనిషన్నాక! ఖచ్చితమయిన కత్తి ఉంటుందని తెలిసి కూడా చిన్న పిల్లాడిలా బజ్జీలు ఎందుకు తినాలనుకోవడం?"

ఇద్దరూ మరి కాసేపు మాట్లాడుకున్నాక శంకర్రావ్ వెళ్ళిపోయాడు.

రెండ్రోజులు గడిచాక చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు ఓ కాలూ, చెయ్యీ పడిపోయి ఇంటికి చేరుకున్నాడు రామానుజం.

అందరూ ఆ విషయం మర్చిపోయే లోగానే మరో ఉదంతం జరిగిపోయిందా వీధిలో.

శంకర్రావ్ కుటుంబ సభ్యులందరూ హాస్పటల్లో ఎడ్మిట్ అవాల్సి వచ్చింది.

ఈ విషయం గోపాలానికి ఆఫీసులో తెల్సింది.

వెంటనే ఆఫీస్ స్టాఫందరూ హాస్పిటల్ పరిగెత్తేరు.

"శంకర్రావ్ ఇవాళ ఆఫీసులో కనిపించకపోయేసరికి శెలవు పెట్టాడేమో అనుకున్నాను...." రంగనాధం

"ఇంతకూ అసలు ఏం జరిగిందట? కుటుంబమంతా ఇలా హాస్పిటల్ పాలయ్యేరు?" అడిగాడు గోపాలం.

"ఏదయినా అంటురోగమేమో?" అన్నాడు సీతారాజు.

"ఏ అంటు రోగమయినా ఇలా హఠాత్తుగా ఒకేసారి అందరికీ ఎలా అంటుకుంటుందయ్యా!" అడిగాడు రాజారావు.

"నేను చెప్తున్నాగా — ఇది తప్పకుండా ఆహారం కల్తీ కేసే అయి వుంటుంది?" అన్నాడు శ్రీరంగం ఖచ్చితంగా చెప్తూ.

"కానీ శంకర్రావు కల్తీ విషయంలో చాలా జాగ్రత్తగానే ఉంటాడే!"

"అవును తాగే మంచినీళ్లు వేడి చేస్తాడు. స్వయంగా గానుగ పట్టించి నూనెనే వాళ్ళ ఊరునుంచి తెప్పించి వాడతాడు. బియ్యం ఒక్కొక్క గింజా వేసి చేసి చూసి అప్పుడు అన్నం వండుతారు. ఎండు మిరపకాయలు కొని వాళ్ళే కారం కొట్టుకుంటారు. కాఫీపొడి వాడే సంవత్సరానికోసారి స్వయం వెళ్ళి కాఫీ తోటల దగ్గరుండి స్టాక్ తెచ్చుకుంటాడు. ఉప్పు స్వయంగా బందరులోని సముద్రం పక్కన ఉప్పు కొటార్ల నుంచి ఎకా ఎకీన తెచ్చుకుంటాడు. కుంకుడుకాయల తోటలకు వెళ్ళి తనే కోసుకొస్తాడు. ఆకు కూరలు, కూరగాయలు వగైరా తన పెరట్లో పెంచుతాడు. మరి ఇంత బందోబస్తుగా ఉన్నా ఇదెలా జరిగిందో?"

అందరూ హాస్పిటల్ చేరుకున్నారు.

అక్కడ ఎదురుగ్గా కూర్చున్న గుమాస్తాని వివరాలడగ సాగాడు సీతారాజు.

"శంకర్రావ్ అనీ - మొత్తం కుటుంబమంతా ఇంతకుముందే చేరారట. ఏ వార్డులో ఉన్నారు?"

"ఇక్కడ ప్రస్తుతం మిగతా వార్డులన్నీ మూసివేశారు. ఫుడ్ ఎడల్టరేషన్ మేల్, ఫుడ్ ఎడల్టరేషన్ ఫిమేల్, ఫుడ్ ఎడల్టరేషన్ చిల్డ్రెన్ అని మూడు వార్డులున్నాయ్. కనుక ఆ కుటుంబమంతా ఈ మూడు వార్డుల్లోనూ వెతికితే దొరుకుతారు...." అన్నాడతను.

అందరూ పోలోమని ఫుడ్ ఎడల్టరేషన్-మేల్ వార్డులోకి నడిచారు

ఆ వార్డులన్నీ పేషెంట్లతో క్రిక్కిరిసి పోయి వున్నాయ్. కింద కూడా ఉన్నారు కొంత మంది. 326 బెడ్ మీద ఉన్నాడు శంకర్రావు.

మనిషి చాలా నీరసంగా ఉన్నాడు.

"ఏం పరవాలేదులే బ్రదరూ! భయపడకు, రెండ్రోజుల్లో కోలుకుంటావులెందరూ" సానుభూతిగా అన్నాడు గోపాలం.

"నా బాధ అది కాదురా, నాకెప్పటినుంచో సేమ్యా పాయసం తాగాలని ఉంది. అయినా కల్తీల భయం వల్ల ఆ కోరికను బలవంతంగా అణచేసుకున్నాను. ఇలా హాస్పిటల్ పాలవాల్సి వస్తుందని తెల్సిఉంటే నిన్న ఆ పాయసం కూడా చేయించుకు తాగేసి ఉండేవాడిని...." దిగులుగా అన్నాడు శంకర్రావు.

అతనిని చూసి అందరూ జాలిపడ్డారు.

"ఇంతకూ ఇదంతా కల్తీవల్లేనని నిర్ధారణ చేశారా?"

"పూర్తిగా!"

"నువ్వు చాలా జాగ్రత్తగా ఉంటావు కదా! ఏ వస్తువు విషయంలో మోస పోయావు?"

"బంగాళా దుంపలు!"

"బంగాళా దుంపలా?" అందరూ ఆశ్చర్యంగా భయంగా అడిగారు.

"అవును! ప్రొద్దున్న ఇళ్ళ వెంబడి బంగాళా దుంపలు అమ్ముకొని కొచ్చినయ్. కిలో రూపాయ్ అన్నాడు. బజార్లో అయితే కిలో మూడ్రూపాయలు కదా అని మా ఆవిడ ఆశపడి ఓ కిలో కొనేసింది. వాటిని కూర వండడానికని కోస్తున్నప్పుడే అనుమానం వచ్చింది. లోపలంతా పిండి లాంటిది ఉంది.."

అయితే కూరగాయలు కూడా కల్తీవి వస్తున్నాయన్న మాట...." భయంగా అన్నాడు శ్రీరంగం.

"మిగతా ఏ వస్తువులో కల్తీ జరిగినా న్యాయమే గాని ఇలా కూరగాయల్లో కల్తీ జరగడం టూ మచ్" అన్నాడు రాజారావు.

శంకర్రావు భార్యా పిల్లల్ని కూడా పరామర్శించారు వాళ్ళు. ఆ తరువాత ఎవరిళ్ళకు వాళ్ళు బయల్దేరారు.

"మరో రెండ్రోజులుంటే చాలునట! డిశ్చార్జ్ చేసేస్తామని చెప్పారు డాక్టర్లు" అన్నాడు గోపాలం.

అందరూ ఆనందించారు.

"పోనీలే పాపం! లేకపోతే అన్నిటికీ ఇబ్బంది పడిపోతారు!" అన్నాడు శ్రీరంగం.

అయితే వారిని నాలుగు రోజులయినా డిశ్చార్జీ చేయకపోయేసరికి మళ్ళీ హాస్పిటల్ కి వెళ్ళారందరూ

శంకర్రావ్ పూర్తిగా కోలుకున్నట్లు కనిపించాడు.

"ఏమిట్రా? ఇంకా డిశ్చార్జ్ చేయలేదూ?" శంకర్రావుని అడిగాడు రాజారావ్.

"ఖర్మ అంతే!" ఏడుపు మొఖంతో అన్నాడు శంకర్రావ్


"ఎందుకు? ఏం జరిగిందసలు?"

"వాళ్ళిచ్చిన మందులు మంచివయితే రెండ్రోజుల్లోనే డిశ్చార్జ్ చేసి ఉండే వాళ్ళు. కానీ వారికి లభించిన మందులన్నీ కల్తీ వేనట. అంచేత మరి నాల్రోజులు మేము ఇక్కడే ఉండాలిట....

అందరూ తెల్లబోయారు.

మరి రెండ్రోజుల తర్వాత శంకర్రావు కుటుంబం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయింది.

అందరూ ఆ విషయం ఇంకా పూర్తిగా మర్చిపోకుండానే ఎస్టాబ్లిష్ మెంట్ కి...



సోమయాజులు ఓదుకాణంలో నెయ్యికొను క్కువచ్చి సుష్టుగా నెయ్యి సుకని భోజనం చేసే సరికి పిచ్చిఎక్కిం. పిచ్చికేకలు పెడుతూ వీధిలో తిరగడం ప్రారంభించాడు. చివరకు అతనిని పిచ్చాసుపత్రిలో చేర్చక తప్పలేదు. ఇది జరిగినవారం రోజుల్లోరఘుపతి పూరీలు తిని గంటలోనే ప్రాణాలు విడిచిపెట్టాడు. ఆ తరువాత బాబూరావు ఏ బిస్కెట్లుతిని కుక్కలా అరవడం ప్రారంభించి ఆ తరువాత శాశ్వతంగా మాట్లాడడ మానివేశాడు

ప్రజలంతా హడలిపోతున్నారు

ఎప్పుడు ఎవరికేమవుతుంది ఎవరికీతెలీదంలేదు ఓరోజుపొద్దుగూకుతుండగారామ్మోహన్ పరుగుతోవచ్చాడు గోపాల్ ఇంటికి.

"ఒరేయ్! మనవీధిలో పెంకుటింటి శ్రీధరరావు ఆత్మహత్యచేసుకోబోతున్నాడు .... అన్నాడు ఖంగారుగా.

"అరె పాపం! ఎందుకని?"

"అప్పు లెక్కువయి పోయాయి అని వాపోలు. రోజూచూస్తూనే ఉన్నాం కదా అతను అప్పుల వాళ్ళతో పడే బాధలు! ...."

"ఇంతకూ ఈ విషయంనీకెలాతెలుసు?"

"ఇందాక అతను ఓ దుకాణంలో నుంచి గోమధుపిండి, సెనగపిండి, రవ్వ, నూనె, కారం, ఉప్పుమొదలయిన సామానులు కొనుక్కుని ఇంటికి తీసుకుపోతూంటే చూశాను. ఆత్మహత్యకు కాకపోతే ఇన్ని వస్తువులు ఒకేసారి ఎందుకు కొంటాడు?" అడిగాడు రామ్మోహన్.

"నిజమే!"వప్పుకున్నాడు

మరి ఇప్పుడేం చేద్దామంటావు?"

"పోలీసులకు రిపోర్టిద్దామా?"

"ఊహు!వాళ్ళేమీ చేయలేరు!"

"మరి!"

"మనమేవెళ్ళి అతనికి నచ్చజెప్తే"? లేదా?'

"ఊహు! మనమాట వింటాడన్న నమ్మక మేమందీ!"

"అలా గయితే మనం ఏం చేయగలిగిందేం

"ఎవరిఖర్మ కెవరూ బాధ్యులు?

రామ్మోహన్ వెళ్ళిపోయాడు.

అతనుఅనుమాన పడ్డట్టేవచ్చాడుశ్రీధర్ రావు అన్నిరకాల వంటకాలతో సుష్టుగా భోజనంచేసి ఆ తరువాత కొన్ని నిముషాలకే ప్రాణం వదిలేశాడు.

మరికొద్ది రోజులు గడచి పోయినయ్,

ఓ రోజు ఉదయమే శంకర్రావ్, రామ్మోహన్ ఇద్దరూ న్యూస్‌పేపర్ తీసుకొని హడావుడిగా గోపాలం ఇంటి కొచ్చారు.

"పద వా ర్తరా బ్రదరూ! మనమందరం ఆనందించాల్సిన రోజిది!" అన్నాడు శంకర్రావు.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు గోపాలం.

"మన శాస్త్రవేత్తలు మనల్ని ఈ కల్తీల బారి నుండి రక్షించడానికి ఓ మహత్తరమైన మందు కనిపెట్టారు. ఆ మందు సీసా ఖరీదు మూడు రూపాయలన్నమాట! ఏ వస్తువయినా సరే అది కల్తీసరుకో కాదో తెలుసుకోవాలంటే మనం ఆ వస్తువు మీద ఆసీసాలోని మందు చుక్క వేయాలి. ఆ వస్తువు రంగు తెల్లగా మారితే అందులో కల్తీ జరిగిందన్న మాట!

అలా కాక నీలం రంగులోకి మారితే అందులో కల్తీ జరగనట్లు! బావుంది లేదూ? రెండ్రోజుల్లో మార్కెట్‌లోకి వచ్చేస్తోందీ మందు "అద్భుతం! ఇంక చూడు నాసామిరంగా! దుకాణంలో మనం కొనేవస్తువుల్ని అక్కడికక్కడే పరీక్షించి కల్తీ జరిగితే షాపు వాడి మొఖానకొట్టొయ్యచ్చు ..." ఆనందంగా అన్నాడుగోపాలం. ఆ రోజు ఎవరినోటి వెంబడి చూసినా ఈ మందు గురించే చర్చ!

అందరూ ఆనందంతో పొంగి పోతున్నారు.

నిజానికి దేవుడే ఆ మందు కనిపెట్టి సైంటిస్టుల రూపంలో వచ్చాడని కూడా చాలా మంది అన్నారు.

రెండ్రోజులవ్వగానే ఆ మందు కోసం అన్ని దుకాణాల ముందూ క్యూలో నిలబడ్డారు ప్రజలు.

తనూ ఒక సీసా కొనుక్కు వచ్చాడు గోపాలం.

నిజానికి నాలుగు సీసాలు ఒకేసారి కొనాలనుకున్నాడు గానీ మనిషి కొక్క సీసా కంటే ఎక్కువ యివ్వనని మొరాయించాడు దుకాణం వాడు.

వెంటనే ఇంట్లో వున్న నూనె ఓ చిన్న గిన్నెలో కొంచెం వంచి దానిని పరీక్షించడం ప్రారంభించాడతను.

ఆ సీసాలో ద్రావకం ఓ చుక్క ఆగిన్నెలోని నూనెలో వేశాడు.

అయిదు నిమిషాలు గడచినా నూనె రంగు ఎటూ మారలేదు.

ఒక వేళ ద్రావకం పవర్ చాల్లేదేమో అని మరో చుక్క వేశాడు,

అయినా నూనె రంగు అలాగే వుంది. మరో రెండు చుక్కలు మందు వేసినా ఫలితం లేకపోయింది.

"ఇదేమిటి? అయితే తెలుపు రంగు కాకపోతే నీలం రంగు ఏదోఒకటిమారాలి కదా" అంది గోపాలం భార్య అసహనంగా.

"అదే నాకూ అర్థం కావటం లేదు...."

సరిగ్గా అప్పుడే "తలుపు తోసుకుని లోపలికి అడుగు పెట్టారు శంకర్రావు, రామ్మోహనూ.

ఇద్దరి చేతుల్లోనూ ఆ మందు సీసా లున్నాయి.

"మందు ఏమయినా పని చేసిందా?" ఆత్రుతగా గోపాలన్ని అడిగా రిద్దరూ.

"ఊహు!"

"ఒక వేళ మన నూనెలోకల్తీలేదేమో!" అనుమానంగా అంది గోపాలం భార్య.

"కల్తీలేకపోయినా అది నీలం రంగు లోకి మారాలికదా!"

"మేమూ అన్ని వస్తువుల్లోనూ దీన్ని వుపయోగించి చూశాము. అసలు రంగే మారందే...." అన్నాడు రామ్మోహన్.

అయిదు నిమిషాలు అందరూ వాడిపోయిన మొఖాలతోఆలోచిస్తూకూర్చున్నారు

"ఆ! తెలిసింది" ఒక్క ఉదుటున లేచి అరిచాడు శంకర్రావు.

"ఏమిటి?"

"అదే! ఆ మందు ఎందుకు పని చేయడం లేదో...."

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాడు గోపాలం.

"కల్తీని కనిపెట్టే ఆ మందులోనే కల్తీ జరిగింది...."

గోపాలం, రామ్మోహన్ ఇద్దరూ తెల్లబోయి బిక్కచచ్చిపోయారు. మందు సీసాలు మూడూ కలిపి కిటికీలో నుంచి విసిరి బయట పారేసింది గోపాలం భార్య.